ARK MEDIA SUBSCRIBE

TS 24 0026809

# నేటి ప్రభాతదర్శిని

మా వార్త రేపటి వెలుగుకు నిదర్శనం | ఎడిటర్ : కనుకుల అనంతరెడ్డి | జాతీయ తెలుగు దినపత్రిక

www.netiprabhatadarshini.in 94932 72754

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 209 | గురువారం, ఆగస్టు 20, 2026 | పేజీలు : 04 | వెల రూ. 1.00/-

**విలేఖరులు కావలెను**

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ.. ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా..? అయితే రండి... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

నేటి ప్రభాతదర్శిని దినపత్రికలో...

నియోజకవర్గ ఇంచార్జ్‌లు మండల రిపోర్టర్‌లు కావలెను..

సంప్ర : 94932 72754

## లోక్‌సభ సీట్లు యధాతథంగా కొనసాగించాలి

**అందులోనే మహిళా రిజర్వేషన్ల అమలు**

**కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ డిమాండ్**



**న్యూఢిల్లీ,ఆగస్ట్19(నేటి ప్రభాత దర్శిని):**

లోక్‌సభ స్థానాల పునర్విభజనను కాంగ్రెస్ పార్టీ మరోసారి వ్యతిరేకించింది. ప్రస్తుతమున్న 543 స్థానాలనే కొనసాగించాలని, వీటిలోనే మహిళా రిజర్వేషన్లు కల్పించాలని పేర్కొంది. పార్లమెంటు సమావేశాల్లో పేపర్ లీక్ అంశంపై కేంద్ర ప్రభుత్వం వెనకడుగు వేసిందని, ఈ విషయంలో ప్రతిపక్షాలు విజయం సాధించినట్లు భావిస్తున్నామని తెలిపింది. నీట్ వ్యవహారంతోపాటు రామమందిర విరాళాల్లో చోటుచేసుకున్న అక్రమాలపై దేశవ్యాప్తంగా క్షేత్రస్థాయిలో పోరాటానికి పిలుపునిచ్చింది. ఈ మేరకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో తీసుకున్న నిర్ణయాలను సీనియర్ నేతలు కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్‌లు మీడియాకు వెల్లడించారు. అరుణాచల్ ప్రదేశ్‌లో చైనా ఆక్రమణలపై కేంద్రం సమాధానం చెప్పాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. విదేశీ విధానంపైనా విమర్శలు గుప్పించింది. అనేక అంశాల్లో కేంద్రం వైఫల్యం చెందిందని ఆరోపించిన కాంగ్రెస్.. విద్యార్థులు, యువతతో రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న 'ఛాత్రోంకి గూంజ్' కార్యక్రమాన్ని మరింత విస్తరించాలని సీడబ్ల్యూసీ నిర్ణయించింది. దేశవ్యాప్తంగా 800 నగరాలు, పట్టణాల్లో వీటిని నిర్వహించాలని, కొన్ని చోట్ల రాహుల్ పాల్గొంటారని పేర్కొంది.

## ఏపిలో పురపాలక ఎన్నికలకు రంగం సిద్ధం

**87 పురపాలక సంఘాల్లో ఎన్నికలు నిర్వహణ**



**అమరావతి,ఆగస్ట్19(నేటి ప్రభాత దర్శిని):**

ఏపీలో పురపాలక ఎన్నికల నిర్వహణలో బీసీలకు 33.33 శాతం రిజర్వేషన్లను యథాతథంగా అమలు చేస్తూ ముందుకెళ్లనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. పురపాలక శాఖ కమిషనర్, సంచాలకులు ప్రభుత్వానికి సమర్పించిన నివేదిక ప్రకారం.. రాష్ట్రంలోని మొత్తం 123 పురపాలక సంఘాలకు గానూ 100 చోట్ల త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే పాలకవర్గాల ఐదేళ్ల పదవీకాలం ముగిసిన 87 పురపాలక సంఘాల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ ఏడాది నవంబర్ నాటికి పదవీ కాలం పూర్తి చేసుకోనున్న మరో 13 చోట్ల కూడా ఇప్పుడే ఎన్నికలు జరపనున్నారు. న్యాయపరమైన వివాదాలు, ఇతర సమస్యల కారణంగా మిగిలిన 23 పురపాలక సంఘాల్లో ప్రస్తుతానికి ఎన్నికలు సాధ్యపడవని ప్రభుత్వం తెలిపింది. 16వ ఆర్థిక సంఘం తాజా మార్గదర్శకాల ప్రకారం.. స్థానిక సంస్థలకు నిధులు మంజూరు కావాలంటే ప్రజలతో ఎన్నికైన పాలకవర్గం తప్పనిసరి. సకాలంలో ఎన్నికలు నిర్వహించకపోతే పట్టణ స్థానిక సంస్థలకు రావాల్సిన నిధులు ఆగిపోయే ప్రమాదముంది. రాజ్యాంగబద్ధమైన పాలనతో పాటు, ఆర్థిక సంఘం నిధులను సద్వినియోగం చేసుకునే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఎన్నికల ప్రక్రియను వేగవంతం చేసింది. ఈ ప్రక్రియలో రాష్ట్ర ఎన్నికల సంఘంతో పూర్తిస్థాయిలో సమన్వయం చేసుకోవాలని పురపాలక శాఖ కమిషనర్‌ను ప్రభుత్వం ఆదేశించింది.

# కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు

**రైలు, రహదారి మౌలిక సదుపాయాలకు పెద్దపీట రూ.13,041 కోట్ల విలువైన ఐదు ప్రాజెక్టులకు ఆమోదం**



**న్యూఢిల్లీ,ఆగస్ట్19(నేటి ప్రభాత దర్శిని):**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. దేశంలో రైలు, రహదారి మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేసేలా మొత్తం రూ.13,041 కోట్ల విలువైన ఐదు ప్రాజెక్టులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. వీటిలో నాలుగు రైల్వే బహుళ మార్గాల ప్రాజెక్టులు కాగా, మరొకటి బిహార్‌లో రహదారి ప్రాజెక్టు. కేంద్ర కేబినెట్ ఆమోదించిన నాలుగు రైల్వే ప్రాజెక్టుల మొత్తం వ్యయం సుమారు రూ.9,450 కోట్లు. ఇవి నాలుగు రాష్ట్రాల్లో రైల్వే మార్గాల సామర్థ్యాన్ని పెంచడంతో పాటు రద్దీని తగ్గించేందుకు ఉద్దేశించినవి. ముఖ్యంగా గూడూరు-గుమ్మిడిపుండి 3, 4వ లైన్లకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రూ.2,229 కోట్లతో గూడూరు-గుమ్మిడిపుండి 3, 4వ లైన్లు ఏర్పాటు చేయనున్నారు. అలాగే ఖరగ్‌పూర్-భద్రక్ 4వ లైన్‌కు రూ.3,352 కోట్లు, భద్రక్-హరిదాస్‌పూర్ 4వ లైన్‌కు రూ.1,583 కోట్లు, కటక్-పారాదీప్ 3, 4వ లైన్లకు రూ.2,286 కోట్లు కేటాయించార. రైల్వే ప్రాజెక్టులు పూర్తయితే సరుకు రవాణా సామర్థ్యం గణనీయంగా పెరగనుంది. మొత్తం మీద సుమారు 1.3 కోట్ల టన్నుల అదనపు సరుకు రవాణా సామర్థ్యం అందుబాటులోకి వస్తుందని అంచనా వేస్తున్నారు. ప్రయాణికుల రైళ్ల రాకపోకలు కూడా మరింత సులభతరం కానున్నాయి. లాగే బిహార్‌లోని ముజఫర్‌పూర్-సీతామర్హి-సోన్‌బర్సా హైవే నిర్మాణానికి కూడా కాబినెట్ నుంచి ఆమోదం లభించింది. నాలుగు లైన్లతో నిర్మించే ఈ హైవేకు రూ.3,591 కోట్లు కేటాయించారు. ఈ రహదారి బిహార్ ప్రాంతాలకు మెరుగైన అనుసంధానాన్ని కల్పించడంతో పాటు నేపాల్ సరిహద్దు వైపు రవాణా సౌకర్యాలను బలోపేతం చేయనుంది.

## ప్రతి రైతుకు సకాలంలో రుణాలు అందాలి




**బ్యాంకులే రైతుల వద్దకు వెళ్లగలగాలి**

**వారి ఆదాయం పెంచడంలో భాగస్వామ్యం కావాలి**

**బ్యాంకర్ల సమావేశంలో డిప్యూటి సిఎం భట్టి సూచన**

**హైదరాబాద్,ఆగస్టు 19(నేటి ప్రభాత దర్శిని):**

అర్హత ఉన్న ప్రతి రైతుకూ సకాలంలో రుణాలు అందేలా బ్యాంకులే రైతుల వద్దకు వెళ్లాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బ్యాంకర్లకు సూచించారు. రుణాలు ఇవ్వడమే కాకుండా రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యంగా పనిచేయాలని స్పష్టం చేశారు. స్టేట్ లెవల్ బ్యాంకర్స్ సమావేశంలో ఈ మేరకు కీలక సూచనలు చేశారు. వ్యవసాయ రంగానికి 2026 జూన్ వరకూ రూ.52,337 కోట్ల రుణాలు అందించినట్లు తెలిపారు. డెయిరీ, మత్స్య, ఉద్యాన, పామాయిల్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు మరింతగా రుణాలు పెంచాలని ఆదేశించారు. రుణం చెల్లించలేని రైతుల ఆదాయం ఎందుకు తగ్గిందో విశ్లేషించి, సమస్యలకు పరిష్కారాలు చూపాలని బ్యాంకర్లకు సూచించారు. ఓ÷ూఓఇలకు రుణం మంజూరు చేయడమే కాకుండా సకాలంలో నిధులు అందించడం ముఖ్యమని అన్నారు. అఉ÷ుఓ÷ూఇ కింద రూ.4,463 కోట్ల విలువైన 16,265 ప్రతిపాదనలు ఆమోదించినట్లు వెల్లడించారు. రుణాల కోసం వ్యాపారులను పూచీకత్తు నిబంధనలతో ఇబ్బంది పెట్టవద్దని స్పష్టం చేశారు. క్యూర్, ప్యూర్, రేర్‌కు అనుగుణంగా ప్రత్యేక బ్యాంకింగ్ వ్యూహాలను రూపొందించాలని భట్టి విక్రమార్క సూచించారు. తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా 'బ్యాంకింగ్ రోడ్‌మ్యాప్' సిద్ధం చేయాలని అన్నారు. 2034 నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 1 ట్రిలియన్ డాలర్లకు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యమని పేర్కొన్నారు. జనధన్ ఖాతాల్లో 19.13 లక్షల ఖాతాలు జీరో బ్యాలెన్స్‌లో ఉన్నాయని తెలిపారు. ప్రతి గ్రామానికీ బ్యాంకింగ్ సేవలు అందేలా బిజినెస్ కరస్పాండెంట్లను మరింత క్రియాశీలం చేయాలని ఆదేశించారు.



## అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు దక్కేలా కృషి చేయాలి: మహమ్మద్ అలీ షబ్బీర్

**ఎస్ఐఆర్ ఫేజ్-2 ముసాయిదా ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలి**

**ఉమ్మడి నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో 1.50 లక్షల ఓట్లు గల్లంతయ్యాయని గుర్తింపు**

**బూత్ స్థాయిలో గల్లంతైన ఓట్ల వివరాలు పరిశీలించాలని పిలుపు**

**అర్హులైన ఓటర్ల పేర్లు తిరిగి నమోదయ్యేలా చర్యలు చేపట్టాలి**

**ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటర్ల జాబితా కీలకం: మహేష్‌కుమార్ గౌడ్, సీతక్క**

2





## 2028లో బీసీల రాజ్యాధికార ప్రభంజనం

**గద్వాల, నాగర్‌కర్నూల్, నారాయణపేట, వనపర్తిలో బీసీ జెండా ఎగరడం ఖాయం**

**టీఆర్పీ చీఫ్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న**

2

# 2028లో బీసీల రాజ్యాధికార ప్రభంజనం

**గద్వాల, నాగర్‌కర్నూల్, నారాయణపేట, వనపర్తిలో బీసీ జెండా ఎగరడం ఖాయం**

**టీఆర్పీ చీఫ్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న**

**నేటి ప్రభాత దర్శిని హైదరాబాద్ డెస్క్**

హైదరాబాద్: తెలంగాణలో బీసీల రాజకీయ ప్రాతినిధ్యంపై తెలంగాణ రాజ్యాధికార పార్టీ చేపట్టిన 'సర్జికల్ స్ట్రైక్--59' విశ్లేషణలో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయని పార్టీ పేర్కొంది. గద్వాల, నాగర్‌కర్నూల్, నారాయణపేట, వనపర్తి నియోజకవర్గాల్లో బీసీల ఓటు బలం అధికంగా ఉన్నప్పటికీ రాజకీయ ప్రాతినిధ్యం మాత్రం ఆశించిన స్థాయిలో లేదని టీఆర్పీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పేర్కొన్నారు.

**బీసీల ఓటు బలం.. రాజకీయ అధికారం మాత్రం దూరం**

వనపర్తిలో మొత్తం 2,71,371 ఓట్లకు గాను 1,70,595 బీసీ ఓట్లు ఉన్నాయని, ఇది సుమారు 62.87 శాతమని మల్లన్న తెలిపారు. రెడ్డి సామాజిక వర్గానికి 15,485 ఓట్లు మాత్రమే ఉన్నాయని, అయినప్పటికీ రాజకీయ ఆధిపత్యం కొనసాగుతోందని మండిపడ్డారు. 1985 తర్వాత వనపర్తిలో బీసీ ఎమ్మెల్యే లేకపోవడాన్ని ఆయన గుర్తు చేస్తూ రాబోయే ఎన్నికల్లో ఇక్కడ బీసీ ఎమ్మెల్యే అయ్యి తీరుతాడని తెలిపారు. గద్వాలలో మొత్తం 2,56,644 ఓట్లలో 1,77,781 ఓట్లు బీసీలవేనని, అంటే 69.26 శాతం అని తెలిపారు. రెడ్డి సామాజిక వర్గానికి 10,174 ఓట్లు మాత్రమే ఉన్నప్పటికీ రాజకీయ ఆధిపత్యం కొనసాగుతోందని అన్నారు. 1999లో చివరి సారిగా గట్టు భీముడు బీసీ ఎమ్మెల్యేగా గెలిచిన విషయాన్ని గుర్తు చేస్తూ,2029 అసెంబ్లీ ఎన్నికల్లో మళ్ళీ బీసీ ఎమ్మెల్యే గెలుస్తాడని ధీమా వ్యక్తం చేశారు. నాగర్‌కర్నూల్‌లో 2,33,014 ఓట్లకు గాను 1,26,213 బీసీ ఓట్లు ఉన్నాయని, ఇది 54.16 శాతమని మల్లన్న పేర్కొన్నారు. రెడ్డి సామాజిక వర్గానికి 12,714 ఓట్లు మాత్రమే ఉన్నాయని తెలిపారు. గతంలో వంగా నారాయణ గౌడ్ నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి బీసీల రాజకీయ సత్తాను చాటారని గుర్తుచేశారు. నారాయణపేటలో మొత్తం 2,32,062 ఓట్లలో 1,56,002 ఓట్లు బీసీలవేనని, అంటే 67.22 శాతం అని తెలిపారు. రెడ్డి సామాజిక వర్గానికి 10,652 ఓట్లు మాత్రమే ఉన్నప్పటికీ రాజకీయ అధికారం కొనసాగుతోందని విమర్శించారు. 2009 తర్వాత ఇక్కడ బీసీ ఎమ్మెల్యే లేకపోవడాన్ని గుర్తుచేశారు.

**2028లో సీన్ మారుతుంది**

బీసీలు తమ ఓటు బలాన్ని రాజకీయ అధికారంగా మార్చుకోవాల్సిన సమయం వచ్చిందని తీన్మార్ మల్లన్న పిలుపునిచ్చారు. ప్రధాన రాజకీయ పార్టీలు బీసీలను ఓటు బ్యాంకుగా మాత్రమే ఉపయోగించుకుంటున్నాయని ఆరోపించారు. "బీసీల లెక్కలు బయటపడ్డాయి.. ఇక రాజ్యాధికారం కూడా మనదే. 2028 అసెంబ్లీ ఎన్నికల్లో ఈ నాలుగు నియోజకవర్గాల్లో బీసీ జెండా ఎగరాలి. ముందస్తు ఎన్నికలు వస్తే 2029లోనైనా బీసీల రాజకీయ సత్తా చాటాలి" అని మల్లన్న స్పష్టం చేశారు. బీసీలు ఐక్యంగా నిలబడి తమ రాజకీయ ప్రాతినిధ్యం కోసం పోరాడితే గద్వాల, నాగర్‌కర్నూల్, నారాయణపేట, వనపర్తి నియోజకవర్గాల్లో రాజకీయ సమీకరణాలు మారడం ఖాయమని మల్లన్న పేర్కొన్నారు.

# ఖానాపూర్‌లో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

**తెలంగాణ చౌక్ వద్ద జెండా ఆవిష్కరణ**

**ఫోటోగ్రాఫర్ల ఆధ్వర్యంలో ఘనంగా ర్యాలీ**

**ఆడబిడ్డ వివాహానికి రూ.5,116 ఆర్థిక సహాయం**

**గోశాలకు రూ.1,650 విలువైన దాణా అందజేత**

**సంక్షేమ కార్యక్రమాలతో ఆదర్శంగా నిలిచిన ఫోటోగ్రాఫర్లు**



**ఖానాపూర్ టౌన్, ఆగస్టు 19 (నేటి ప్రభాత దర్శిని న్యూస్):**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండల ఫోటో, వీడియోగ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆగస్టు 19న ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఖానాపూర్‌లోని తెలంగాణ చౌక్ వద్ద జరిగిన కార్యక్రమంలో మండల సంఘం పీఎస్‌టీలు అధ్యక్షులు గోపిరాజశేఖర్, ప్రధాన కార్యదర్శి దోనకంటి శ్రీనివాస్, కోశాధికారి జంజిరాల రాజేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ సొల్లు నవీన్ తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల సమర్పించారు. అనంతరం నిర్మల్ జిల్లా ఉపాధ్యక్షులు పెద్ది నర్సయ్య కొబ్బరికాయ సమర్పించగా, రాష్ట్ర సహాయ కార్యదర్శి చింతామణి శ్రీనివాస కృష్ణస్వామి చేతుల మీదుగా రాష్ట్ర జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గీతమైన 'జయ జయహే తెలంగాణ'ను ఆలపించారు. అనంతరం 'జై ఫోటోగ్రఫీ' అంటూ నినాదాలు చేస్తూ ఫోటోగ్రాఫర్లు ర్యాలీగా ఖానాపూర్ పురవీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. అలాగే రాష్ట్రం నుంచి వచ్చిన 'ఆడబిడ్డ పెళ్లికి సహాయం చేయండి' అనే పోస్టుకు స్పందించి ఖానాపూర్ మండల సంఘం నిధుల నుంచి పెళ్లి కానుకగా జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలానికి చెందిన మహిళా ఫోటోగ్రాఫర్ కళ్యాణం లక్ష్మి కుమార్తె కళ్యాణం సౌందర్య వివాహానికి రూ.5,116 ఆర్థిక సహాయం అందించారు. ఈ మొత్తాన్ని కళ్యాణం సౌందర్య ఫోన్‌పే నంబర్‌కు పంపించారు. అనంతరం స్థానికంగా ఉన్న ఓం శ్రీ కాళీమాత గోశాలను సందర్శించి అక్కడి ఆవులకు రూ.1,650 విలువైన దాణాను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఇసారపు నవీన్, జిల్లా కార్యవర్గ సభ్యులు బొంగోని సురేష్, మండల సంఘ గౌరవాధ్యక్షులు గుగ్గిళ్ల ఎల్లయ్య, కుటుంబ భరోసా ఇన్‌చార్జి ఎలిగేటి మల్లేశ్, కోర్ కమిటీ అధ్యక్షులు కశావేని నాగరాజు, ఉప కోశాధికారి నర్రా మహేందర్, ముఖ్య సలహాదారులు పులి శ్రీనివాస్, పెద్ది మల్లేశ్, మాదిరే సతీష్, కొండా ప్రశాంత్, రాజేందర్, పులి వెంకటేష్, భీరం పోశెట్టి, బుసారపు శేఖర్, గాండ్ల రాజశేఖర్, నవీన్, పటేరి మల్లేశ్, కామెర శ్రీనివాస్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు దక్కేలా కృషి చేయాలి: మహమ్మద్ అలీ షబ్బీర్





**ఎస్ఐఆర్ ఫేజ్-2 ముసాయిదా ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలి**

**ఉమ్మడి నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో 1.50 లక్షల ఓట్లు గల్లంతయ్యాయని గుర్తింపు**

**బూత్ స్థాయిలో గల్లంతైన ఓట్ల వివరాలు పరిశీలించాలని పిలుపు**

**అర్హులైన ఓటర్ల పేర్లు తిరిగి నమోదయ్యేలా చర్యలు చేపట్టాలి**

**ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటర్ల జాబితా కీలకం: మహేష్‌కుమార్ గౌడ్, సీతక్క**

**నిజామాబాద్, ఆగస్టు 20 (నేటి ప్రభాత దర్శిని ప్రతినిధి):**

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ఫేజ్–2లో భాగంగా ఓటర్ల జాబితా ముసాయిదా విడుదలైన నేపథ్యంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిజామాబాద్ పట్టణంలోని ఎంకే గార్డెన్స్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, ఎమ్మెల్యే మదన్‌మోహన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమైన హక్కు అని అన్నారు. ఇటీవల విడుదలైన ముసాయిదా ఓటర్ల జాబితాను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు క్షుణ్ణంగా పరిశీలించాలని నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో కలిపి సుమారు 1.50 లక్షల ఓట్లు ముసాయిదా జాబితాలో గల్లంతైనట్లు తాము గుర్తించామని షబ్బీర్ అలీ తెలిపారు. ఈ అంశాన్ని జిల్లా పార్టీ నాయకులు, కార్యకర్తలు అత్యంత సీరియస్‌గా తీసుకోవాలని, బూత్ స్థాయిలో గల్లంతైన ప్రతి ఒక్కరి ఓట్ల వివరాలను పరిశీలించి, అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు తిరిగి ముసాయిదా జాబితాలో నమోదయ్యేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి నియోజకవర్గం, మండలం, గ్రామం, ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో నాయకులు ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గల్లంతైన ఓట్లను గుర్తించడంతో పాటు అర్హత కలిగిన ఆయా ఓటర్ల పేర్లు ఎందుకు తొలగించబడ్డాయో వివరాలను పరిశీలించి, నిజామాబాద్ జిల్లాలోని అర్హులైన ఓటర్లందరూ తమ ఓటు హక్కును కోల్పోకుండా అవసరమైన ప్రక్రియను బూత్ లెవెల్ ఏజెంట్లు దగ్గరుండి పూర్తి చేయించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను ఆదేశించారు. కేవలం పార్టీ నాయకులు మాత్రమే కాకుండా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఈ కార్యక్రమాన్ని తమ వంతు బాధ్యతగా తీసుకోవాలని షబ్బీర్ అలీ పేర్కొన్నారు. ఆయా బూత్ పరిధిలోని ఓటర్లతో నేరుగా మాట్లాడి ఓటరు జాబితాలో వారి పేర్లు ఉన్నాయా లేదా అనే విషయాన్ని కూడా పరిశీలించాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి అర్హుడైన పౌరుడికి ఓటు హక్కు ఉండటం అత్యంత ముఖ్యమని, ఎటువంటి కారణాలతోనైనా అర్హులైన ఓటర్ల పేర్లు ముసాయిదా ఓటరు జాబితా నుంచి తొలగిపోకుండా నిజామాబాద్ జిల్లాలోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై ప్రజలకు సరైన అవగాహన కల్పించి, అవసరమైన పత్రాలు, అభ్యంతరాలు, దరఖాస్తుల విషయంలో అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటర్ల జాబితాలో నమోదయ్యేలా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని స్పష్టం చేశారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ ఫేజ్–2లో ఓటర్ల జాబితా ముసాయిదాను ప్రతి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు, కార్యకర్త పరిశీలించాలని సూచించారు. బూత్ స్థాయిలో ఓటర్ల జాబితాలను పరిశీలించి అర్హులైన ఓటర్ల పేర్లు గల్లంతయితే వాటిని గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి వెంటనే తీసుకెళ్లాలని ఆదేశించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన బూత్ స్థాయి నాయకులు అందరూ సమన్వయంతో అర్హుడైన ప్రతి ఓటరుకు ఓటు హక్కు ఉండేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటర్ల జాబితా అత్యంత కీలకమని, ఈ అంశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ యంత్రాంగం అత్యంత అప్రమత్తంగా ఉండాలని హితవు పలికారు. ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో నిజామాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క మాట్లాడుతూ ఓటరు జాబితా ముసాయిదాలో అర్హులైన వారి పేర్లు గల్లంతయితే వారికి అన్యాయం జరగకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత నిజామాబాద్ జిల్లాలోని ప్రతి కాంగ్రెస్ పార్టీ నాయకుడు, కార్యకర్తపై ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆయా జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ తమ జిల్లాల్లోని గ్రామాలు, పట్టణాలు, వార్డులు, పోలింగ్ బూత్‌ల వారీగా ఎస్ఐఆర్ ఓటరు ముసాయిదా జాబితాలను పరిశీలించి ప్రజలకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని పిలుపునిచ్చారు. నిజామాబాద్ జిల్లాలో జరిగిన ఎస్ఐఆర్ ప్రక్రియలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయలేదని, ఇందుమూలంగా జిల్లాలో అత్యధికంగా ఓట్లు గల్లంతయ్యాయని మంత్రి సీతక్క అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో నిర్వహించిన ముసాయిదా ఓటరు జాబితాలో గల్లంతైన అర్హులైన ఓటర్లందరి ఓట్లు తిరిగి ముసాయిదా ఓటరు జాబితాలో తప్పకుండా నమోదయ్యేలా ప్రతి కాంగ్రెస్ పార్టీ నాయకుడు, కార్యకర్త తమ వంతు కృషి చేయాలని, ఈ విషయాన్ని అందరూ సీరియస్‌గా తీసుకుని బాధ్యతగా పనిచేయాలని సూచించారు. లేనిపక్షంలో రాబోయే ఎన్నికల్లో నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీకి తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉందని హితవు పలికారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై నిజామాబాద్ నియోజకవర్గ ప్రజల్లో అవగాహన కల్పిస్తూ అర్హులైన ఓటర్ల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నిజామాబాద్ మేయర్ కూరగాయల ఉమారాణి, ఎమ్మెల్యే మదన్‌మోహన్, బాల్కొండ నాయకులు ముత్యాల సునీల్‌రెడ్డి, ఆర్మూర్ నాయకులు ప్రొద్దుటూరు వినయ్‌రెడ్డి, యూసుఫ్ అలీ, కాసుల బాలరాజ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు అరికెల నర్సారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, నిజామాబాద్ డీసీసీ కార్పొరేషన్ అధ్యక్షుడు బొబ్బిలి రామకృష్ణ, డీసీసీ ఇన్‌చార్జి అధ్యక్షుడు మల్లికార్జున్, తెలంగాణ రాష్ట్ర వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు మానాల మోహన్‌రెడ్డి, ఈరవత్రి అనిల్, నూడా చైర్మన్ కేశవేణు, రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజలు ఇందిరమ్మను మరువలేరు

**ఐదు లక్షల ఆర్థిక సహాయం పేదలకు వరం**

**ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు భారీ ఊరట**

**నిర్మాణ ఖర్చులు తగ్గించేందుకే 230 రూపాయలకే సిమెంట్**

**ఇందిరమ్మ గృహప్రవేశానికి హాజరైన కడారి తిరుపతి**

**నేటి ప్రభాత దర్శిని పెగడపల్లి**




తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంత ఇల్లు లేని అర్హులైన పేద కుటుంబాలకు పక్కా ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ. 5 లక్షల ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని నందగిరి గ్రామంలో నూతనంగా నిర్మించుకున్న గర్వంద రమేష్ గౌడ్ ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కడారితిరుపతి మండల నాయకులు మరియు స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు కడారి తిరుపతి మాట్లాడుతూ సొంత స్థలం ఉన్నవారికి ఇల్లు కట్టుకోవడానికి ఈ నిధులు ఎంతో బాసటగా నిలుస్తుందని, స్థలం లేని వారికి ప్రభుత్వమే స్థలంతో పాటు నిర్మాణానికి నిధులు కూడా మంజూరు చేస్తుంది. మునుముందు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు 230 రూపాయలకే సిమెంట్ బస్తా అందించేందుకు పేదల పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆలోచన దిశలో ప్రభుత్వం ముందుకు సాగుతుందని అర్హులైన లబ్ధిదారులకు తాజా ఊరటగా తక్కువ ధరకే సిమెంట్ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నిర్మాణ ఖర్చులు తగ్గించేలా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఆనందంతో హర్షం వ్యక్తం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కడారి తిరుపతి అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దనియాల రజిత సురేష్ మండల నాయకులు ఏఎంసీ డైరెక్టర్లు చెట్ల కిషన్,చాట్ల విజయభాస్కర్, మహేష్,మేకల మల్లయ్య,నాయకులు దోమలకుంట సర్పంచ్ శ్రీనివాస్,మూల రామ్ రెడ్డి బొమ్మ గోని జితేందర్ గౌడ్ నాయకులు పాల్గొన్నారు

నేటి ప్రభాతదర్శిని
www.netiprabhatadarshini.in 94932 72754

# అక్రమంగా మద్యం విక్రయిస్తున్న నేటుల శోభారాణి అలియాస్ లలితపై పిడి యాక్ట్

**నేటి ప్రభాత దర్శిని! హైదరాబాద్, చంద్రాయన గుట్ట!**




అక్రమంగా మద్యం విక్రయిస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగిస్తున్న నెటుల. శోభారాణి (అలియాస్) లలితపై ఛత్రినాక పోలీసులు పిడి యాక్ట్(ప్రివెంటివ్ డి టెన్షన్) నమోదు చేశారు. గతంలో గుడుంబా విక్రయాలు జరిపే ఆమెపై పదుల సంఖ్య లో పాత కేసులు ఉన్నాయి, గుడుంబా బంద్ కావడంతో ఇంట్లోనే అక్రమంగా మద్యం విక్రయాలు కొనసాగిస్తుంది. పోలీసులు ఎన్నిసార్లు కేసులు పెట్టిన పట్టించుకోకపోవడంతో నగర పోలీస్ కమిషనర్ విసి సర్జనార్ ఉత్తర్వులు మేరకు పీడీ యాక్ట్ కేసు నమోదు చేసినట్లు ఇన్ స్పెక్టర్.ఎస్. కోటేశ్వరరావు తెలిపారు. లలితా బాగ్ ప్రాంతానికి చెందిన నేటుల శోభారాణి అలియాస్ లలిత (50 )భర్త సుశీల్ కుమార్ అక్రమంగా మద్యం విక్రయాలు జరుపుతున్నారు. ఆమెపై హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ లో 33 కేసులు ఉన్నాయి. శాంతి భద్రతలకు భంగం కలిగిస్తున్నందున నగర పోలీస్ కమిషనర్ పీడీ యాక్ట్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆమెను అదుపులోకి తీసుకొని న్యాయమూర్తి ముందు హాజరు పరచగా చంచల్ గూడా సెంట్రల్ జైలుకు తరలించారు.

# ఉమ్మడి నిజామాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై పీఏసీ సమావేశం

**పార్టీ సంస్థాగత బలోపేతంపై విస్తృత చర్చ**

**భవిష్యత్ కార్యాచరణపై ఉమ్మడి జిల్లా నేతలతో సమాలోచన**

**సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ**

**హాజరైన పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, మంత్రి సీతక్క**

**పాల్గొన్న పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, డీసీసీ నేతలు**




**కామారెడ్డి, ఆగస్టు 19 (నేటి ప్రభాత దర్శిని):**

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా పొలిటికల్ అఫైర్స్ కమిటీ (పీఏసీ) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ పాల్గొని, పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంతో పాటు భవిష్యత్ కార్యాచరణపై ఉమ్మడి జిల్లా నాయకులతో కలిసి చర్చించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క, ఎంపీ సురేష్‌కుమార్ షెట్కార్, మేయర్ ఉమారాణి, ఎమ్మెల్యే మదన్‌మోహన్, కార్పొరేషన్ డీసీసీ అధ్యక్షుడు బొబ్బిలి రామకృష్ణ, డీసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్, కార్పొరేషన్ చైర్మన్లు మనాల మోహన్‌రెడ్డి, ఇరవత్రి అనిల్, కేశ వేణు, రైతు కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# మర్కల్ మహిళా డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ పార్టీ సెలబ్రేషన్స్.

**నేటి ప్రభాత దర్శిని ప్రతినిధి. కామారెడ్డి**



కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండల్ మర్కల్ నందు ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల కామారెడ్డి (మర్కల్ )నందు ఫ్రెషర్స్ పార్టీ సెలెబ్రేషన్స్ చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. శోభారాణి జ్యోతి ప్రజ్వలన చేశారు. తదనంతరం విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. విద్యార్థులంతా వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలతో, నృత్యాలతో అలరించారు. మిస్ ఫ్రెషర్ గా ప్రియదర్శిని, మిస్ స్టైలిష్ గా భవాని, మిస్ టాలెంట్ గా మన్విత ఎంపికయ్యారు. ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపల్ ఎస్. కృష్ణవేణి, కల్చరల్ కమిటీ కో ఆర్డినేటర్ డాక్టర్ కే. వనజ, సభ్యులు నవనీత, ప్రియాంక, అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కాంగ్రెస్ హామీల మోసాన్ని ప్రజల్లో ఎండగడతాం

**బీజేపీ పట్టణ అధ్యక్షులు గంగారెడ్డి**



**నేటి ప్రభాతదర్శిని బాన్సువాడ ప్రతినిధి.**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో మోసం చేస్తోందని, ఆ మోసాన్ని ప్రజలకు తెలియజేసేందుకు వాల్ పోస్టర్లను విడుదల చేస్తున్నామని బీజేపీ పట్టణ అధ్యక్షులు కొనాల గంగారెడ్డి అన్నారు. బాన్సువాడ బీజేపీ పార్టీ కార్యాలయంలో సోమవారం కాంగ్రెస్ మోసపూరిత హామీలపై వాల్ పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో 6 గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, అధికారంలోకి వచ్చాక ప్రజలను, యువతను, విద్యార్థులను, రైతులను మోసం చేస్తోందని విమర్శించారు. ప్రభుత్వం ఏర్పడగానే పెండింగ్ స్కాలర్ షిప్ లు విడుదల చేస్తామని, ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ ఇస్తామని, రైతులకు రుణమాఫీ, బోనస్ ఇస్తామని చెప్పి ఇప్పుడు మర్చిపోయారని ఆరోపించారు. హామీలు నెరవేర్చాలని ప్రశ్నిస్తున్న విద్యార్థులు, యువకులపై కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, లేని పక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని, లేకుంటే వచ్చే ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, కౌన్సిలర్ గజ్జల మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రసాద్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఉమేష్, నాయకులు పాశం భాస్కర్ రెడ్డి, శ్యామల శ్రీకాంత్, మహేందర్, పురుషోత్తం, సచిన్, సందీప్, సాయిరెడ్డి, భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన మురికి కాలువలో చెత్త వేస్తే జరిమానా

**మున్సిపల్ కమిషనర్ హెచ్చరిక**



బాన్సువాడ పురపాలక సంఘం పరిధిలోని ప్రధాన మురికి కాలువలో చెత్త, వ్యర్థాలు వేస్తే వారిని గుర్తించి జరిమానా మున్సిపల్ కమిషనర్ గంగాధర్ హెచ్చరించారు. ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త వేయడం వల్ల నీటి ప్రవాహానికి అంతరాయం ఏర్పడి పారిశుధ్య సమస్యలు తలెత్తుతున్నాయని మున్సిపల్ కమిషనర్ గోపు. గంగాధర్ తెలిపారు. ప్రజలు, వ్యాపారులు కాలువల్లో చెత్త వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కాలువల్లో చెత్త వేస్తున్న వారిని గుర్తించి నిబంధనల ప్రకారం జరిమానా విధిస్తామని, పదేపదే ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. పట్టణ పరిశుభ్రత కోసం మున్సిపల్ సిబ్బందితో ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు తమ ఇళ్లు, దుకాణాల చెత్తను కాలువల్లో వేయకుండా మున్సిపల్ సిబ్బందికి అప్పగించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో సహకరించాలని కమిషనర్ పట్టణ ప్రజలకు దుకాణ యజమానులకు సూచించారు.

# ఇంటింటి నుంచి చెత్త సేకరించే ఆటో సిబ్బంది దౌర్జన్యం

**మూడు, నాలుగు రోజులకు ఒకసారి మాత్రమే చెత్త సేకరణ**

**ఇళ్లలో పేరుకుపోతున్న చెత్తతో తీవ్ర ఇబ్బందులు**

**వర్షాకాలంలో వ్యాధుల భయంతో బస్తీవాసుల ఆందోళన**

**సమస్యను ప్రశ్నిస్తే దురుసుగా వ్యవహరిస్తున్నారంటూ ఆరోపణలు**

**ఆటో సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్‌కు విజ్ఞప్తి**



**హైదరాబాద్, చంద్రాయణగుట్ట (నేటి ప్రభాత దర్శిని):**




పాతబస్తీ గౌలిపుర డివిజన్ శ్రీరామ్‌నగర్ ప్రాంతంలో ఇంటింటి నుంచి చెత్తను సేకరించే ఆటో సిబ్బంది సక్రమంగా, సమయానికి రాకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మూడు, నాలుగు రోజులకు ఒకసారి మాత్రమే చెత్త సేకరణకు ఆటోలు వస్తుండటంతో ఇళ్లలో చెత్త పేరుకుపోయి, దుర్వాసన వెదజల్లుతోందని బస్తీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండటంతో చిన్నారులు మలేరియా, టైఫాయిడ్, డెంగీ వంటి వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని వారు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై ప్రజలు చెత్త తరలించే ఆటో సిబ్బందిని ప్రశ్నించగా, వారు దురుసుగా వ్యవహరిస్తూ అసభ్య పదజాలంతో దూషిస్తున్నారని ఆరోపిస్తున్నారు. గతంలో ఇదే సమస్యపై ప్రజావాణి కార్యక్రమంలో డీసీ సుభాష్‌రావుకు, అలాగే ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేయగా, డీసీ సుభాష్‌రావు గౌలిపుర డివిజన్ జీహెచ్‌ఎంసీ జవాన్ బిక్షపతితో మాట్లాడి, చెత్తను తరలించే రిక్షా వ్యక్తిని నియమించి సమస్యను పరిష్కరించారని తెలిపారు. ప్రస్తుతం చెత్తను తరలించే రిక్షా వ్యక్తితో ఆటో సిబ్బంది గొడవపడి, అతనిని అసభ్య పదజాలంతో దూషించడంతో అతను చెత్త సేకరించడం లేదని పేర్కొన్నారు. దీంతో సమస్య మళ్లీ మొదటికి వచ్చిందని బస్తీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై జోనల్ కమిషనర్ ప్రత్యేక దృష్టి సారించి, చెత్తను తరలించే ఆటో సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవడంతో పాటు వారిని వేరే ప్రాంతానికి తరలించాలని బస్తీవాసులు కోరుతున్నారు.

# జల్సాల అలవాటుతో ప్రిన్సిపల్ ఇంట్లో దొంగతనం ప్లాన్

**రూపారెడ్డి గుర్తు పట్టడంతో కత్తితో పొడిచి హత్య**

**డబ్బు, సెఫ్‌ఫోన్ తీసుకుని పరార్**


**వివిధ కోణాల్లో పరిశీలించి ఇద్దరు విద్యార్థుల పట్టివేత**

**హత్యకేసును వివరించిన ఎస్పీ శరత్ చంద్ర**

**నల్గొండ,ఆగస్ట్19(నేటి ప్రభాత దర్శిని):**

సంచలనం సృష్టించిన నల్గొండ జిల్లా కొండమల్లేపల్లిలోని నాగార్జున స్కూల్ ప్రిన్సిపల్ రూపారెడ్డి హత్య కేసులో జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ కీలక విషయాలు వెల్లడించారు. జల్సాలకు అలవాటుపడిన ఇద్దరు విద్యార్థులు చేసిన ఘాతుకమని వెలిపారు. ఆ ఇద్దరు ప్రిన్సిపల్ ఇంటికి దొంగతానికి వెళ్లారని చెప్పారు. ఈ క్రమంలో గోడదూకి ఇంట్లో ప్రవేశించి చోరీకి పాల్పడిన విద్యార్థిని రూపారెడ్డి గుర్తించడంతో తన వెంట తీసుకెళ్లిన కత్తితో ఆమెను హత్య చేశాడన్నారు. స్కూల్ ఫీజుల వసూళ్లు జరుగుతుండటంతో ప్రిన్సిపల్ ఇంట్లో డబ్బు ఉంటుందని భావించి ఐదు రోజుల ముందు నుంచే చోరీకి ప్లాన్ చేశారన్నారు. నల్గొండలో నిర్వహించిన మీడియా సమావేశంలో హత్య కేసు వివరాలను ఎస్పీ వెల్లడించారు. రూపారెడ్డి హత్య కేసుపై ఐదు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి వివిధ కోణాల్లో దర్యాప్తు చేపట్టాం. దీని వెనుక పాత నేరస్థులు, సైకోలు ఉన్నారేమోనని విచారించాం. ఆ ప్రాంతంలోని సుమారు 70 సీసీ కెమెరాలను పరిశీలించాం. వాటి ఆధారంగానే పారిపోతున్న నిందితులను గుర్తించాం. రూపారెడ్డి చివరిసారిగా ఆమె పిన్నితో మాట్లాడుతూ బాబు అనే పదం వాడారు. దీంతో ఆ దిశగా దర్యాప్తు చేపట్టాం. ఎవరితో ఆమె అలా మాట్లాడారనే విషయంపై ముందుకెళ్లాం. స్కూల్‌లో పిల్లలను కూడా అలా అంటారేమోనని అక్కడ విచారించాం. ప్రిన్సిపల్ హత్య తర్వాత నాలుగురోజులు ఆ స్కూల్‌కు సెలవులు ఇచ్చారు. రీఓపెన్ తర్వాత గైర్హాజరైన 13 మంది విద్యార్థుల గురించి ఆరా తీశాం. వారిలో ఐదుగురు పదోతరగతి విద్యార్థులు ఉన్నారు. అందులో ఇద్దరు రెండు మూడు రోజుల నుంచి డబ్బు ఖర్చు చేస్తూ జల్సాలు చేస్తున్నట్లు సమాచారం వచ్చింది. వారిని అదుపులోకి తీసుకుని విచారించాం. నిందితుల్లో ఒకరి వద్ద రూ.1.54 లక్షల నగదు, ఐఫోన్ ఉన్నట్లు గుర్తించాం. నగదు ఎక్కడిదని ప్రశ్నించగా తల్లిదండ్రులు ఇచ్చినట్లు చెప్పాడు. ఆ నోట్లపై రక్తపు మరకలు ఉన్నాయి. వాటి నమూనాలను ల్యాబ్‌కు పంపిస్తే మనిషి రక్తంగా తేలింది. రూపారెడ్డి నిందితుల్లో ఒకడు అదే స్కూల్ హాస్టల్‌లో ఉండేవాడు. గతంలో అతడి బ్యాగ్‌లో కొంత డబ్బు, సెల్‌ఫోన్ దొరకడంతో ప్రిన్సిపల్ రూపారెడ్డి, టీచర్లు మందలించి డేస్కాలర్‌గా మార్చారు. ఆ సమయంలో తల్లిదండ్రుల ముందు అతడిని మందలించారు. ఈ క్రమంలో ప్రిన్సిపల్‌పై కక్ష పెంచుకున్నాడు. నిందితుడికి ఆల్కహాల్ అలవాటు, బైక్‌లపై మోజు ఉంది. నెల క్రితం గోవా టూర్‌కి వెళ్లాడు. ఎలాగైనా డబ్బు సంపాదించాలనే ఆశతో ఐదురోజుల ముందు నుంచే రూపారెడ్డి ఇంట్లో దొంగతనానికి ప్లాన్ వేసుకున్నారని ఎస్పీ3 వివరించారురు. సమీపంలోని సీసీ కెమెరాలను పరిశీలించారు. ఏ సమయంలో చోరీ వెళ్లాలనే విషయాలపై చర్చించుకున్నారు. ఈనెల 11న స్కూల్ నుంచి వచ్చిన తర్వాత నిందితులు ఇద్దరూ కలిసి ప్రిన్సిపల్ ఇంటికి వెళ్లారు. అందులో ఒకరు మాస్క్ పెట్టుకుని గోడదూకి లోపలికి వెళ్లాడు. ఈ క్రమంలో మాస్క్ ఊడిపోవడం, ప్రిన్సిపల్ గుర్తుపట్టడంతో ఆమెను హత్య చేశాడు. 27 సార్లు కత్తితో పొడిచాడు. ఆ సమయంలో ఆమె ఫోన్ కిందపడటంతో దాన్ని తీసుకెళ్లిపోయారు. నిందితుల నుంచి రూ.1.54 లక్షల నగదుతో పాటు ఐఫోన్, రూపారెడ్డి మొబైల్‌ను స్వాధీనం చేసుకున్నాం. నిందితులు మైనర్లు అయినందున వారిని జువైనల్ జస్టిస్ బోర్డుకు పంపిస్తాం అని ఎస్పీ వివరించారు.

# ఫోటో జర్నలిస్టుగా చంద్రబాబు



**అమరావతి,ఆగస్ట్19(నేటి ప్రభాత దర్శిని):**

వరల్డ్ ఫొటోగ్రఫీ డే సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫొటో జర్నలిస్ట్‌గా మారారు. ఫొటో జర్నలిస్ట్‌లు అందరిని కలిపి సీఎం గ్రూప్ ఫొటో తీశారు. కెమెరా తీసుకుని తానే ఫొటో తీస్తానని చెప్పారు. వరల్డ్ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా అసెంబ్లీ ప్రాంగణంలో ముఖ్యమంత్రి చంద్రబాబును ఫొటో జర్నలిస్ట్‌లు బుధవారం కలిశారు. ఈ సందర్భంగా ఫొటో జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలిపారు. చరిత్రను నమోదు చేస్తూ.. జ్ఞాపకాలను పదిలపరుస్తున్న ఫొటోగ్రాఫర్లకు సీఎం అభినందనలు తెలిపారు. మానవ అనుభవాలను, అద్భుతమైన చిత్రాలుగా ఆవిష్కరిస్తున్న ఫొటోగ్రాఫర్లకు శుభాకాంక్షలు చెప్పారు. మీడియా, ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్లను కలవడం ఎంతో గౌరవంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఫొటోగ్రాఫర్ల అంకితభావం, కళాత్మకత, నిరంతర కృషి అభినందనీయమని ప్రశంసించారు.

# ఇంటర్ బోర్డులో విజిలెన్స్ తనిఖీలు

**హైదరాబాద్,ఆగస్ట్19(నేటి ప్రభాత దర్శిని):**

నాంపల్లిలోని తెలంగాణ ఇంటర్ బోర్డు కార్యాలయంలో విజిలెన్స్ సోదాలు జరిగాయి. విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం తనిఖీలు కొనసాగిస్తోంది. 2019 ఇంటర్ ఫలితాల వ్యవహారంలో గ్లోబరీనా సంస్థ అవకతవకలకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. మార్కుల్లో తప్పులు దొర్లడంతో పలువురు విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ఈ నేపథ్యంలో సీఎం ఆదేశాలతో విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం రంగంలోకి దిగింది. ఇంటర్ బోర్డు మాజీ కార్యదర్శి అశోక్‌ను విజిలెన్స్ అధికారులు విచారిస్తున్నారు.

# టేబుల్‌పై డిఎంకె అవినీతి ఫైల్స్

**వాటిని అప్పడే తెరిచేలా చేయకండి**

**తమిళనాడు అసెంబ్లీలో సిఎం విజయ్ సంచలన వ్యాఖ్యలు**

**చెన్నై,ఆగస్ట్19(నేటి ప్రభాత దర్శిని):**

ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ తమిళనాడు అసెంబ్లీలో సంచలన వ్యాఖ్యలు చేశారు. గత డీఎంకే ప్రభుత్వంలో మూడు శాఖల్లో జరిగిన అవినీతికి సంబంధించిన వివరాలు తన దగ్గర ఉన్నాయన్నారు. డీఎంకే నేతల అవినీతికి సంబంధించిన రెండు ఫైల్స్ తన టేబుల్‌పైనే ఉన్నాయని.. సమయం వచ్చినప్పుడు ఆ ఫైల్స్ తెరుస్తానని స్పష్టం చేశారు. తనను బలవంతం చేసి.. వాటిని ఇప్పుడే తెరిచేలా చేయొద్దని డీఎంకే నేతలకు వార్నింగ్ ఇచ్చారు. డీఎంకే ప్రభుత్వ హయాంలో రోడ్ల నిర్మాణ పనుల్లో చోటుచేసుకున్న అవకతవకలపై బుధవారం తమిళనాడు అసెంబ్లీలో చర్చ జరిగింది. చర్చ సందర్భంగా అధికార టీవీకే, ప్రతిపక్ష డీఎంకే సభ్యుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి విజయ్ డీఎంకే పార్టీ సభ్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ.. 'ప్రజలకు ఎప్పుడు.. ఏం చెప్పాలో నాకు తెలుసు. అందుకే ప్రజలు మాపై నమ్మకంతో ఈ స్థానంలో కూర్చోబెట్టారు. ఉప ఎన్నికల సమయంలో నేను మాట్లాడతాను. ప్రజలకు కొంత మంచి జరగనివ్వండి' అని అన్నారు.

# పుణె జిల్లాలో దారుణ ఘటన

**బాలికపై అత్యాచార యత్నం...హత్య**

**యువకుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**పుణె,ఆగస్ట్19(నేటి ప్రభాత దర్శిని):**

మహారాష్ట్రలోని పుణె జిల్లాలో దారుణ ఘటన చోటుచేసుకుంది. 9 ఏళ్ల బాలికపై పొరిగింటి వ్యక్తి అత్యాచారం చేసి హత్యకు పాల్పడ్డాడు. ఆ పొరుగింటి 25 ఏళ్ల వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. నిందితుడికి కఠిన శిక్ష విధించాలని, కేసును త్వరితగతిన విచారించాలని డిమాండ్ చేస్తూ గ్రామస్థులు పుణె-నాసిక్ జాతీయ రహదారిని దిగ్బంధించారు పుణె జిల్లాలోని ఓ గ్రామానికి చెందిన బాధిత బాలిక నాలుగో తరగతి చదువుతోంది. ఆమె తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలుగా పనిచేస్తున్నారు. మంగళవారం అనారోగ్యంగా ఉండటంతో బాలిక పాఠశాలకు వెళ్లకుండా ఇంట్లోనే ఉండిపోయింది. మధ్యాహ్నా సమయంలో తల్లిదండ్రులు ఇంట్లో లేని విషయాన్ని తెలుసుకున్న నిందితుడు బాలికను లైంగికంగా వేధించాడు. అనంతరం గొంతు నులిమి హత్య చేశాడు బాలిక ఇంట్లో కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థులు కలిసి పరిసర ప్రాంతాల్లో గాలించారు. గంటల పాటు వెతికినా ఎక్కడా ఆచూకీ లభించకపోవడంతో చివరకు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఆ బాలిక కోసం కుటుంబ సభ్యులు, గ్రామస్థులతో కలిసి నిందితుడు కూడా వెతికాడు. దర్యాప్తులో భాగంగా పోలీసులు పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ కెమెరాల దృశ్యాలను పరిశీలించారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా సైకిల్‌పై వెళ్తున్న వ్యక్తి కనిపించాడు. వ్యక్తిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా అతడు నేరాన్ని అంగీకరించినట్టు పోలీసులు తెలిపారు. నిందితుడు ఇచ్చిన సమాచారం ఆధారంగా పోలీసులు ఓ వాగు సమీపంలోని చెట్టు కింద బాలిక మృతదేహాన్ని గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించారు. ఘటనాస్థలాన్ని ఫోరెన్సిక్ బృందం పరిశీలించి కీలక ఆధారాలను సేకరించింది. నిందితుడికి మరణశిక్ష విధించాలని, కేసును త్వరితగతిన విచారించాలని బాలిక కుటుంబ సభ్యులు, గ్రామస్థులు డిమాండ్ చేశారు.

# ఎల్లారెడ్డిపేటలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం





**జెండా ఎగరేసి వేడుకలకు శ్రీకారం**

**వృద్ధులకు పండ్ల పంపిణీ**

**ఫోటోగ్రాఫర్లకు అవార్డుల ప్రదానం**

**కళా కెమెరా క్లబ్ ఆధ్వర్యంలో సన్మానం**

**మరెన్నో అద్భుత చిత్రాలు తీయాలని అభినందనలు**

**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఆగస్టు 19 (నేటి ప్రభాత దర్శిని ప్రతినిధి):**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఎగరేసి, వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా అవార్డు గ్రహీత సాన్వి డిజిటల్ ఫోటో స్టూడియో పాలజీ శంకర్‌చక్రి, గాజుల శ్రీనివాస్, రాజన్న సిరిసిల్ల జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్ అధ్యక్షుల చేతుల మీదుగా అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా కళా కెమెరా క్లబ్ ఆధ్వర్యంలో ఫోటోగ్రాఫర్లను శాలువా కప్పి ఘనంగా అభినందించారు. భవిష్యత్తులో మరెన్నో అద్భుతమైన ఫోటోలను చిత్రీకరించాలని ఆకాంక్షించారు.



# ప్రాణాపాయంలో భర్త.. ఆదుకోవాలని భార్య వేడుకోలు

**హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో తీవ్ర అనారోగ్యంతో చికిత్స**

**గుండెపోటుతో పాటు తలలో రక్తం గడ్డకట్టినట్లు వైద్యుల వెల్లడి**

**అత్యవసరంగా రెండు పెద్ద శస్త్రచికిత్సలు అవసరమని వైద్యుల సూచన**

**చికిత్సకు రూ.15 లక్షలకు పైగా ఖర్చవుతుందని వెల్లడి**

**దాతలు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు ఆదుకోవాలని విజ్ఞప్తి**

**ముస్తాబాద్, ఆగస్టు 19 (నేటి ప్రభాత దర్శిని ప్రతినిధి):**

అప్పుల బాధతో ఉపాధి కోసం దుబాయ్ వెళ్లి, అనారోగ్యం కారణంగా ఇటీవలే స్వగ్రామానికి తిరిగి వచ్చిన తన భర్త ఆరెపల్లి శంకర్ ప్రస్తుతం తీవ్ర అనారోగ్యంతో హైదరాబాద్‌లోని మల్లారెడ్డి నారాయణ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం అందించి తన భర్త ప్రాణాలను కాపాడాలని భార్య ఆరెపల్లి నర్సవ్వ వేడుకుంటున్నారు. ముస్తాబాద్ మండలం చీకోడు గ్రామానికి చెందిన ఆరెపల్లి శంకర్ అప్పుల బాధతో ఉపాధి కోసం దుబాయ్ వెళ్లారు. అయితే అక్కడ అనారోగ్యానికి గురికావడంతో ఇటీవలే స్వగ్రామానికి తిరిగి వచ్చారు. ఈ క్రమంలో ఆగస్టు 15వ తేదీ అర్ధరాత్రి సమయంలో తీవ్రంగా ఛాతిలో నొప్పి రావడంతో ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. కుటుంబ సభ్యులు హుటాహుటిన హైదరాబాద్‌లోని మల్లారెడ్డి నారాయణ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో వైద్యులు పలు పరీక్షలు నిర్వహించగా గుండెపోటుతో పాటు తలలో రక్తం గడ్డకట్టినట్లు, అంతర్గతంగా రక్తస్రావం జరుగుతున్నట్లు వైద్యులు తెలిపారని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఆసుపత్రి అధికారిక వివరాల ప్రకారం మల్లారెడ్డి నారాయణ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి హైదరాబాద్‌లోని జీడిమెట్ల-సూరారం ప్రాంతంలో ఉంది. శంకర్ పరిస్థితి అత్యంత విషమంగా ఉందని, అత్యవసరంగా రెండు పెద్ద శస్త్రచికిత్సలు చేయాల్సి ఉందని, ఆలస్యం చేస్తే ప్రాణానికే ప్రమాదం ఉందని వైద్యులు తెలిపినట్లు నర్సవ్వ తెలిపారు. రెండు సర్జరీలు, తదుపరి చికిత్సకు సుమారు రూ.15 లక్షలకు పైగా ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పారని, ఇప్పటికే సుమారు రూ.5 లక్షల వరకు ఖర్చు చేశామని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం మరో రూ.10 లక్షలకు పైగా అవసరం ఉండటంతో అంత మొత్తం సమకూర్చే స్థోమత తమకు లేదని కన్నీటి పర్యంతమయ్యారు. "నా భర్త ప్రాణాలను కాపాడుకోవడానికి మా కుటుంబం చేయగలిగినంతా చేశాం. ప్రస్తుతం మా చేతుల్లో డబ్బులు లేవు. దాతలు, మానవతావాదులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు స్పందించి తమకు తోచినంత ఆర్థిక సహాయం అందించి నా భర్త ప్రాణాలను కాపాడాలని చేతులు జోడించి వేడుకుంటున్నాను" అని ఆరెపల్లి నర్సవ్వ విజ్ఞప్తి చేశారు. సహాయం చేయదలచిన వారు పేరు: ఆరెపల్లి నర్సవ్వ గ్రామం: చీకోడు, మండలం: ముస్తాబాద్ SkrqhSh# 2# Jrrjoh# Sd|= 9640069661 పేరు: DUDSDOOL#QDUVDYYD1#చిన్న మొత్తమైనా తమ కుటుంబానికి ఎంతో విలువైనదని, దాతలు ముందుకు వచ్చి శంకర్ చికిత్సకు సహకరించాలని నర్సవ్వ కోరుతున్నారు.



# 22/ఎ సమస్యకు ఫాస్ట్ ట్రాక్ పరిష్కారం

**ప్రతి కేసును వేగంగా పరిష్కరించాలి**

**పరిస్థితిని పర్యవేక్షించిన మంత్రి పొంగులేటి**

**అధికారులకు టెలికాన్ఫరెన్స్‌లో దిశానిర్దేశం**

**హైదరాబాద్,ఆగస్టు19(నేటి ప్రభాత దర్శిని):**

నిషేధిత జాబితాలో ఉన్న భూములకు సంబంధించి ప్రజల్లో నెలకొన్న గందరగోళానికి త్వరితగతిన తెరదించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఫాస్ట్‌ట్రాక్ విధానంలో చర్యలు చేపట్టిందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. 22/ఎ జాబితాలో భూమి ఉందనే ఒక్క కారణంతోనే రిజిస్ట్రేషన్ దరఖాస్తులను తిరస్కరించవద్దని, ప్రతి కేసును సమగ్రంగా పరిశీలించి అర్హులైన వారికి ఎలాంటి జాప్యం లేకుండా న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. బుధవారం ఖమ్మం జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి పొంగులేటి 22/ఎ అంశంపై ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ, రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంతు, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లతో నిరంతరం సంప్రదింపులు జరిపారు. మంత్రి ఆదేశాల మేరకు కలెక్టర్లు సబ్ రిజిస్ట్రార్లతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించడంతో పాటు క్షేత్రస్థాయిలో పరిస్థితిని పర్యవేక్షించారు. అనంతరం అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి మాట్లాడుతూ. 22/ఎ జాబితాలో భూమి ఉందనే కారణంతో మాత్రమే రిజిస్ట్రేషన్‌ను నిలిపివేయడం లేదా తిరస్కరించడం చేయవద్దని ప్రతి కేసును సమగ్రంగా పరిశీలించాలని ఆదేశించారు. సంబంధిత భూమి 22/ఎ నిషేధిత జాబితాలోకి ఎందుకు వచ్చింది? అందుకు సంబంధించిన రికార్డులు ఏమి చెబుతున్నాయి? ప్రస్తుతం భూమి వాస్తవ పరిస్థితి ఏమిటి? హక్కుదారుడి వద్ద ఉన్న పత్రాలు ఏమిటి? గతంలో జరిగిన రిజిస్ట్రేషన్లు, ప్రభుత్వ రికార్డుల్లోని వివరాలు ఏమిటి? వంటి అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్‌కు అవకాశం లేని వాటికి రిజిస్ట్రేషన్ ఎందుకు సాధ్యం కాదో దరఖాస్తుదారులకు స్పష్టంగా తెలియజేయాలని, నిబంధనల ప్రకారం ముందుగా చెల్లించిన రిజిస్ట్రేషన్ ఫీజును తిరిగి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 22/ఎభూముల విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలకు, ఆందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ప్రజల హక్కులను కాపాడుతూనే ప్రభుత్వ భూములను కూడా పరిరక్షిస్తూ, ప్రతి కేసును చట్టబద్ధంగా, పారదర్శకంగా పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. 22/ఎ సమస్యను ఫాస్ట్‌ట్రాక్ విధానంలో పరిష్కరిస్తున్న ప్రభుత్వ చర్యలకు ప్రత్యక్షంగా లబ్ది పొందిన కొందరు తమ అనుభవాన్ని వెల్లడించారు.